క్లుప్తంగా

ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు అందజేత



రాజంపేట: తలమడ్ల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని(2022-2023) పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన రంగ వైష్ణవికి రూ.2వేలు, ర్యావకు మార్కు రూ.1000లను నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. రంగ భాస్కర్ గౌడ్, మొకద్దం అశోక్, అల్లె గంగాధర్, శ్యామ్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



భిక్కనూరు: కంచర్ల గ్రామంలో విక్టరీ ఫ్రెండ్స్ యూత్ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొల్ల పరుశ రాములు, ఉపాధ్యక్షుడిగా బాలెమ్మ బాపురెడ్డి, ప్రధానకార్యదర్శిగా బాలెమ్మ జనార్దన్‌రెడ్డి, తదితరులు ఎన్నికయ్యారు.

సిద్దరామేశ్వరనగర్ వీడీసీ..

భిక్కనూరు: సిద్ధరామేశ్వరాలయం గ్రామాభివృద్ధి నూతన కార్యవర్గాన్ని మంగళవారం గ్రామస్తులు ఎన్నుకున్నారు. బోనాల శ్రీనివాస్‌తో పాటు గజ్వెల్లీ దుర్గాబాబులు అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. చివరకు బోనాల శ్రీనివాస్ ఆరు ఓట్ల తేడాతో వీడీసీ అధ్యక్షుడిగా గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా దండు అరుణ్‌కుమార్, నర్సింపేట కార్తీక్, ప్రధానకార్యదర్శిగా చెన్నంగారి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఎన్నికయ్యారు.

రక్తదానం



కామారెడ్డి టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదాతల సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అత్యధికంగా రక్తదానం చేసిన వారిని ఘనంగా సత్కరించారు. రంజిత్‌మోహన్, శివకుమార్, ప్రవీణ్, విజయ్, స్వామి, నరేష్ తదితరులున్నారు.

దాతలకు సన్మానం



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్‌లో జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసిన 20 మంది యువకులను మంగళవారం గ్రామ సర్పంచ్ దఫేదార్ బాలమణి శాలువాలతో సన్మానించి సత్కరించారు. యువకులు రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలువాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ నాయకులు దఫేదార్ విజయ్ కుమార్, కాశయ్య, మహేందర్, రామాగౌడ్, ప్రకాష్, నరేశ్‌పటేల్, సాయాగౌడ్, వికాస్ తదితరులున్నారు.

భారీ త్రివర్ణ పతాకం అందజేత

రాజంపేట: రాజంపేట గ్రామానికి చెందిన విశ్వహిందూ యువసేన సభ్యులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట బాలుర ఉన్నత పాఠశాలకు 30 మీటర్ల త్రివర్ణ పతాకాన్ని అందజేశారు. అనంతరం స్థానిక పిట్టల గైను(సింహద్వారం)పై జెండాను ఆవిష్కరించారు.

బ్రహ్మాజీవాడిలో హరితహారం



తాడ్వాయి(ఎల్లారెడ్డి): బ్రహ్మాజీవాడిలో మంగళవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు కిరువైపులా, చెరువుగట్టుపై, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు. సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ రాములు పాల్గొన్నారు.

రెపరెపలాడిన తిరంగా జెండా

- జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- పాల్గొన్న అన్నివర్గాల ప్రజలు



ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్



డీపీవోలో.. ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. వాడవాడలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లలో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. మిఠాయిలు పంచి పెట్టారు.పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. ఆగస్టు 15 సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారు దేశానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



బాన్సువాడలో.. ఆర్డీవో భుజంగ రావు



దోమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద..



టీఎన్‌జీవోల సంఘం భవనం వద్ద .. వెంకట్‌రెడ్డి



నస్రుల్లాబాద్‌లో .. ఎంపీపీ పాల్త్య విఠల్



మాచారెడ్డిలో.. ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు



ఎల్లారెడ్డిలో.. ఆర్డీవో రాథోడ్ రమేశ్



ఎల్లారెడ్డిలో.. డీఎస్పీ శ్రీనివాసులు



ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో.. న్యాయమూర్తి హారిక



మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ జాహ్నవి

వీరుల త్యాగాలు మరవలేనివి



బిచ్కుంద(జుక్కల్): స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలు మరవలేనివని ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. మంగళవారం స్వాతంత్ర్యం వేడుకల్లో పాల్గొన్ని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ నాయకుల స్ఫూర్తితో మనందరం ముందుకెళ్లాలని, వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.



జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యాలయం వద్ద ..



జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



నిజాంసాగర్‌లో .. ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి



పెద్దకొడప్‌గల్‌లో.. తహసీల్దార్ దశరథ్



పిట్లం ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీపీ కవిత

భిక్కనూరు: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

బీబీపేటలో.. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి

గాంధారిలో.. ఎంపీపీ రాధా బలరామ్ నాయక్

నాగిరెడ్డిపేటలో.. ఎంపీపీ రాజ్‌దాస్



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో .. ఎమ్మెల్యే సురేందర్



తాడ్వాయిలో.. ఎంపీపీ కొండి రవి



కామారెడ్డిలో .. ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు



దోమకొండ: గడికోటలో.. కామినేని అనిల్‌కుమార్



జెండా ఆవిష్కరిస్తున్న డీటీవో వాణి

బిచ్కుందలో.. సీఐ కృష్ణ

లింగంపేటలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ

మద్నూర్ మార్కెట్ కమిటీలో ..

బీర్కూర్ రైతు వేదిక వద్ద.. ఏఎంసీ చైర్మన్ అశోక్

జాతీయ జెండాలకు అవమానం



మద్నూర్ ఐకేపీ కార్యాలయంలో తలకిందులుగా ఎగురవేసిన జెండా



ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

బాన్సువాడ/మద్నూర్/పెద్దకొడప్‌గల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు చోట్ల జాతీయ జెండాలకు అవమానం జరిగింది. బాన్సువాడలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ జాతీయ జెండాను అవమానించారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో భుజంగరావుకు, డీఎస్పీ కార్యాలయంలో, బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపల్ చైర్మన్ గంగాధర్‌పై, సిబ్బందిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. మద్నూర్ ఐకేపీ కార్యాలయంలో మహిళ అధ్యక్షులు జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారు. దీంతో వెంటనే తేరుకుని జెండాను కిందికి దించి సరి చేసి ఎగురవేశారు. అలాగే లచ్చన్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో ఎగురవేసిన జెండా మధ్యాహ్నం కిందికి దిగిపోయింది. అలాగే పెద్దకొడప్‌గల్ ఐకేపీ కార్యాలయంలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది.

గాంధీని మరిచారు



నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి రాజకీయ పార్టీల నేతలు కనీసం పూల దండ వేయలేదు. ప్రతి ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల రోజున ఆర్యవైశ్యులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఎగురువేసేవారు. కానీ ఈ సారి వేడుకలకు ఆర్యవైశ్యులు దూరంగా ఉండటంతో మహాత్మా గాంధీని మర్చిపోయారు. గాంధీ విగ్రహం పక్కనే అంబేడ్కర్ విగ్రహం ఉండటంతో దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఎగుర వేశారు. పక్కనే గాంధీ విగ్రహం ఉన్నా పట్టించుకోలేదు.

స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



అడ్లూర్ పాఠశాలలో నృత్యం చేస్తోన్న విద్యార్థినులు



తాడ్వాయి రవీంద్రభారతి పాఠశాలలో ..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జానపద గేయాలు, దేశభక్తి పాటలు, జాతీయ గీతాలు, తదితర పాటలతో విద్యార్థులు నృత్యాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారి విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించడానికి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. – సాక్షి నెట్‌వర్క్

లింగంపేట: బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

పెద్దకొడప్‌గల్‌లో..

నాగిరెడ్డిపేటలో..

బిచ్కుందలో..

అమర జవానులకు నివాళులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమృతవాటికలో ఎంపీపీ గరీబున్నిసాబేగం నివాళులర్పించారు. అనంతరం 75 మొక్కలు నాటారు. జాతీయ పతాకం ఆవిష్కరించి వందనం సమర్పించారు. సర్పంచ్ బొల్లు లావణ్య, ఎంపీవో ప్రభాకరచారి, వైస్‌ఎంపీపీ విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంపీపీ గరీబున్నీసాబేగం, అధికారులు, ప్రజాప్రతినిధులు

నేడు తాడ్వాయి సర్వసభ్య సమావేశం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నటట్లు ఎంపీడీవో రాజ్‌వీర్ తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షుడు కొడి రవి అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



నోటీసును అందజేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సెకండ్ ఏఎన్‌ఎంలు మంగళవారం స్థానిక ఇన్‌చార్జి తహసీల్దార్ రాందాస్‌కు సమ్మె నోటీసు అందజేశారు. తమను రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌లను నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ నేటి నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

డ్రెయినేజీ పనులు త్వరగా చేయాలి



నస్రుల్లాబాద్‌లో పరిశీలిస్తున్న ఎంపీపీ పాల్త్య విఠల్

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్లకు వెళ్లే దారికి ఇరువైపులా నిర్మిస్తున్న సైడ్ డ్రైన్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీపీ పాల్త్య విఠల్ అన్నారు. ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, గిర్దావార్ అంజు, ఎంపీవో రాము ఉన్నారు.

కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కామారెడ్డి టౌన్: కామారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం రూ.25 కోట్లను మంజూరు చేసినందుకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిజాంసాగర్ చౌరస్తాలో మంగళవారం మంత్రి కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్ మాట్లాడుతూ.. రాష్ట్రం, పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి కావాలంటే కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అన్నారు. పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గడ్డం చందు, శ్రీనివాస్‌గౌడ్, గెరికంటి లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.